నిబంధనలు ఉల్లంఘించిన కంపెనీలపై కఠిన చర్యలు

● భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

దోతిగూడెంలో ఆప్టిమస్ కెమికల్ కంపెనీలో నిలిచిన వరద నీటిని పరిశీలిస్తున్న ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం, కలెక్టర్

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న కెమికల్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని దోతిగూడెం గ్రామ శివారులో ఉన్న కెమికల్ కంపెనీలను కలెక్టర్ హనుమంతు కె.జెండగే, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సంగీతతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆప్టిమస్, విజయసాయి కెమికల్, హేజోలో కంపెనీల్లో వ్యర్థ రసాయనాల ప్లాంట్లను పరిశీలించారు. అనంతరం ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కెమికల్ కంపెనీలపై పార్లమెంట్‌లో ప్రస్తావించానన్నారు. వ్యర్థ రసాయనాలను భూగర్భంలో కలుపుతూ వాయు కాలుష్యం నింపుతున్న కంపెనీల పద్ధతి మార్చుకోవాలని గతంలోనే హెచ్చరించారని తెలిపారు. వారికి 15రోజులు గడువు ఇచ్చి మరోసారి భూగర్భ జల, వాయు కాలుష్య పరీక్షలు నిర్వహించి నివేదికను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అందిస్తామని తెలిపారు. నిబంధనలు పాటించని కంపెనీలపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దోతిగూడెం కెమికల్ కంపెనీలు పదేండ్లుగా నిబంధనలు పాటించకుండా మండలాన్ని జల, వాయు కాలుష్యంతో నింపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయన్నారు. కంపెనీలను పరిశీలించడంతో ఆప్టిమస్, హేజోలా కంపెనీలు కొన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నాయని, మిగతా కంపెనీలు నిబంధనలు పాటించకుండా వ్యర్థ రసాయనాలను ఇష్టానుసారంగా వదులుతున్నాయని తెలిపారు. కెమికల్ కంపెనీల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతోపాటు జిల్లా కలెక్టర్ సందర్శించాలని సూచించారు. 15రోజులకు వచ్చి నిబంధనలు పాటించని కంపెనీలను రద్దు చేసేలా చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పాకమల్లేశ్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలమల్లేశ్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

● ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

● నల్లగొండ ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

రామగిరి, ఆగస్టు 22 : తాము అధికారంలో వచ్చిన వెంటనే రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తామని ప్రకటించి నేడు రుణమాఫీ విషయంలో పూటకో మాట మారుస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ రైతులను మోసం చేస్తున్నదని ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విమర్శించారు. రుణమాఫీ అమలులో కాంగ్రెస్ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించారు. నల్లగొండ గడియారం సెంటర్‌లో క్లాక్ టవర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి మీద ప్రమాణం చేసి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతామని తెలిపారని గుర్తుచేశారు. అయితే సగం మందికి కూడా రుణమాఫీ చేయకుండా రైతులతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, శిబిరంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ధర్నాలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నాలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్‌వలీ, నాయకులు చీర పంకజ్‌యాదవ్, కటికం సత్తయ్యగౌడ్, మాలె శరణ్యరెడ్డి, బక్కపిచ్చయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, నాయకులు నారబోయిన భిక్షం, కంచనపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, తిప్పర్తి మండలాధ్యక్షుడు దేవ వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, బొల్లెడు వెంకన్న, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీ, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం

● మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ): రైతుల రుణమాఫీ , ఆరు గ్యారెంటీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు పావలావంతు కూడా మాఫీ చేయలేదన్నారు. మరో వైపు రైతు భరోసా ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.17,933 కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7,500 కోట్లు మాత్రమే చేసిందన్నారు. రుణమాఫీని తప్పుదోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును అసభ్యపదజాలంతో దూషించడమే సీఎం రేవంత్‌రెడ్డి ఎజెండా అని విమర్శించారు. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బిల్యా నాయక్, పీఏసీఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, మండలాధ్యక్షుడు వెల్గూరి వల్లపురెడ్డి, రాజీనేని వెంకటేశ్వర్‌రావు, రమావత్ దస్రూనాయక్, ముక్కమల్ల బాలయ్య, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్దన్‌రావు, మునగాల అంజిరెడ్డి, అరేకంటి రాములు, బొడ్డుపల్లి కృష్ణ, తులసీరాంనాయక్, గెలమోని శ్రీను, రమావత్ రమేశ్,బాలు పాల్గొన్నారు.

రైతుబంధు ఎగ్గొట్టినవ్.. రుణ మాఫీ ఎగ్గొడితే ఊరుకోం

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : డిసెంబర్,జూన్ నెలల్లో ఇచ్చే రైతుబంధు ఎగ్గొట్టినవ్..రూ. 2 లక్షల రుణ మాఫీ ఎగ్గొడతామంటే ఊరుకోబోమని, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. బీఆర్ఎస్ పిలుపుమేరకు గురువారం స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా అన్ని బ్యాంకుల్లో రూ. 2లక్షల వరకూ రుణమాఫీ చేసేంత వరకూ రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. రుణమాఫీ కోసం రైతులను బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పుతున్నారని, రైతుల గోస ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డి తగులుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు రుణ మాఫీ ఎంత అయ్యిందో తెలుసా? లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మెడలు వంచి రుణ మాఫీ చేయిస్తామని చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గ రైతులపై నిజంగా ప్రేమ ఉంటే నియోజకవర్గంలో ఇంకా రుణమాఫీ కానీ రైతుల జాబితా సిద్ధం చేసి వెంటనే వారికి రుణ మాఫీ చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసీల్దార్ యశ్వంత్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు మాదధనలక్ష్మీనగేశ్, తరాల బలరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్వేరు ప్రభాకర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు నవీన్‌రావు, రాష్ట్ర నాయకులు సందినేని వెంకటేశ్వరరావు, తక్కెళ్లపల్లి ప్రభాకర్‌రావు, పెండెం సదానందం, సోమ యాదగిరి, దైద పరమేశ్, పాల్గొన్నారు.



దేవరకొండ : ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

వందశాతం రుణమాఫీ చేయాల్సిందే

● మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడటౌన్ : కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులందరికీ వంద శాతం రుణమాఫీ చేయాల్సిదేనని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై మాట తప్పినందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు స్థానిక ఆర్డీఓ కార్యాలయం నియోజకవర్గ రైతులతో కలిసి నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం గురించి సీఎం రేవంత్‌రెడ్డి అసభ్యకరంగా మాట్లాడిన తీరును ఎండగడుతూ తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతిరైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీ, రైతు బంధు పారదర్శకంగా అమలు చేసిందని గుర్తుచేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమా ండ్ చేశారు. నియోజకవర్గానికి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులు తప్ప లక్ష రూపాయాలైన తెచ్చి ఉంటే నేను దేనికైనా సిద్ధం అని తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఉద్యమ నాయకుడు అన్నభీమోజు నాగార్జున చారి, మాజీ ఏఎంసీ చైర్మన్ అండ్ వైస్ చైర్మన్లు బైరం సంపత్, కుందూరు వీరకోటిరెడ్డి,నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి , వివిధ మండలాలధ్యక్షులు మట్టపల్లి సైదయ్యయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, రైతులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

● ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం హాలియాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలోధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు మందు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడినందుకు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో కూడ సగం మంది రైతులకే రుణమాఫీ అయ్యిందని, మిగిలిన రైతులకు కూడ రుణమాఫీ చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. రుణమాఫీ కాని రైతులు ఎవ్వరికీ చెప్పాలో అర్థం కాక అధికారులు చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ రైతులు, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని హితవుపలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు జవ్వాజి వెంకటేశం, కామెర్ల జానయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పిడిగం నాగయ్య, పోదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, సైదాచారి, మొగలయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



నల్లగొండ ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి



మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతుభాస్కర్‌రావు, నాయకులు, రైతులు



నకిరేకల్ : డిప్యూటీ తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

హాలియా : తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీనాయకులు

గుట్ట ఆలయ మాఢవీధుల్లో విప్ ఐలయ్య శుద్ధి

● మాజీ మంత్రి హరీశ్‌రావు నడిచారంటూ కాంగ్రెస్ హంగామా

● రాజకీయ కార్యక్రమమంటూ హస్తం నేతలపై బీఆర్ఎస్ ఫిర్యాదు

యాదగిరిగుట్ట, ఆగస్టు 22 : యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయ మాఢవీధులను గురువారం కాంగ్రెస్ నేతలు శుద్ధి చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటన తర్వాత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తన అనుచరగణంతో హంగామా చేసే ప్రయత్నం చేశారు. కొండపైన మాఢ వీధుల్లో ట్యాంకర్లు తెప్పించి, చీపుర్లతో శుద్ధి పేరుతో డ్రామా క్రియేట్ చేశారు. హరీశ్‌రావు రాజీనామా చేస్తానని అబద్ధపు మాటలు చెప్పి ఆలయంలోకి అడుగు పెట్టారని ఆరోపిస్తూ నేలను శుభ్రం చేశారు. దాంతో యాదగిరిగుట్ట ఆలయ నియమ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారని అభ్యంతరం తెలుపుతూ బీఆర్ఎస్ నేత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితోపాటు మరికొందరు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సాయంత్రం 4.15 గంటల సమయంలో బీర్ల అయిలయ్యతో పాటు మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి, నాయకులు ఎరుకల మహేందర్, గౌళికార్ రాజేశ్, కాటబత్తిని ఆంజనేయులు, దుంబాల వెంకట్‌రెడ్డి, గుండు నర్సింహ ఆలయ సంప్రదాయాలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. శుద్ధి కార్యక్రమాన్ని రాజకీయ నాయకులు చేయడం పట్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. వారిపై కేసులు నమోదు చేయకుంటే ఆందోళనలు చేపడుతామని గొంగిడి మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. మాజీ మంత్రి హరీశ్‌రావుపై పెట్టిన కేసులనే వీరిపైనా పెట్టాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన కోడిగుడ్డు

● ఆయాకు మెమో జారీ

కుళ్లిన గుడ్డును చూపిస్తున్న చిన్నారి

భువనగిరి అర్బన్, ఆగస్టు 22 : పట్టణంలోని ముదిరాజ్ వాడలో గల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి ఇచ్చిన కోడిగుడ్డు కుళ్లిపోయింది. దీంతో విచారణ చేసిన సీడీపీఓ శైలజ గురువారం అంగన్‌వాడీ కేంద్రం ఆయా అరుణకు మెమో జారీ చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ముదిరాజ్ వాడలోని అంగన్‌వాడీ కేంద్రం టీచర్ ఈ నెల 22నుంచి సెలవులో ఉన్నారు. ఈ నెల 8న ఒకసారి, రెండ్రోజుల క్రితం మరోసారి కేంద్రానికి కోడిగుడ్లు వచ్చాయి. రెండ్రోజుల క్రితం వచ్చిన కోడిగుడ్లను ఆయా అరుణ ఉడకబెట్టింది. అందులో ఒక గుడ్డు కుళ్లిపోయినట్లు గుర్తించి దానిని పక్కపెట్టింది. మంచిగా ఉన్న గుడ్లను చిన్నారులకు మధ్యాహ్నం సమయంలో ఇవ్వగా అందరూ తిన్నారు. పక్కన పెట్టిన గుడ్డును పడేయడం ఆయా మరిచిపోయింది. సాయంత్రం తల్లిదండ్రులు చిన్నారులను ఇంటికి తీసుకెళ్లే సమయంలో ఆ గుడ్డును ఓ చిన్నారి తీసుకొని తల్లి దగ్గరకు వెళ్లింది. ఆ గుడ్డును చూసిన ఆ మహిళ.. ఈ గుడ్డు ఎలా ఇచ్చారని అడగడంతో ఆయా జరిగిన విషయం చెప్పింది. చిన్నారులకు ఇలాంటి కోడిగుడ్లు ఎలా ఇస్తారని తల్లిదండ్రులు ఆందోళన చేశారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో వెంటనే అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకుని పూర్తి విచారణ జరిపానని, ఆయా అరుణకు మెమో జారీ చేశామని సీడీపీఓ చెప్పారు. కేంద్రంలో ఎలాంటి తప్పిదాలు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కస్తూర్బా పాఠశాలలో వైద్య పరీక్షలు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 22 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వంశీకృష్ణ, పాఠశాలలోని వంట గదిని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలను వివరించారు. పాఠశాల ఎస్ఓ పద్మ, ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ కర్ణాకర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

PLOT FOR SALE

★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయం
సంగారెడ్డి : 9182777626 | సిరిసిల్ల : 9182777635 | మెదక్ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | ఉప్పల్ : 9182777638
కొత్తగూడెం : 9182777059 | ఖమ్మం : 9182777630 | పాలేరు : 9182777638

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి : ఎంపీడీఓ

సర్వేపల్లిలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ రాములునాయక్

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 22 : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ రాములునాయక్ అన్నారు. 'నాటుదాం ఒక చెట్టు అమ్మపేరు మీద' కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని సర్వేపల్లిలో ప్రధాన వీధుల వెంట మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ రమేశ్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, టీఏ శ్రీశైలం పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను విక్రయించాలి

దుకాణాల్లో మట్టి విగ్రహాలు అమ్మాలని సూచనలు చేస్తున్న మున్సిపల్ అధికారులు

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 : పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక మట్టి విగ్రహాలను విక్రయించాలని మున్సిపల్ అధికారులు, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ విద్యాసాగర్, బిల్ కలెక్టర్ శ్రీనివాసులు సూచించారు. పట్టణంలోని పలు షాపులను గురువారం వారు సందర్శించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుకాణాదారులు మట్టి విగ్రహాలను అమ్మాలని, పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ సహకరించాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది ఏలె సాయి, సాగర్, బాబు, రవి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 22 : అనారోగ్యంతో మృతిచెందిన చందుపట్ల గ్రామానికి చెందిన సోలిపురం భారతమ్మకు పీఏసీఎస్ సభ్యుల డివిడెండ్ నిధి నుంచి రూ.30వేల ఆర్థిక సాయాన్ని గురువారం సొసైటీ మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి అందజేశారు. డైరెక్టర్ మహేందర్, సీఈఓ నర్సింహ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కేంద్ర జలశక్తి అభియాన్ బృందం పర్యటన

మొక్క నాటుతున్న కేంద్ర జలశక్తి అభియన్ బృందం సభ్యులు

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 22 : కేంద్ర జలశక్తి విభాగం నోడల్ అధికారి సొరబ్‌సింగ్, డిప్యూటీ సెక్రెటరీ ఉపేంద్ర దొండే, కేంద్ర భూగర్భ శాస్త్రవేత్తలు మండలంలోని రాచకొండ, వావిళ్లపల్లి, పుట్టపాక గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పీఎంకేసీవై 2.0 కింద నిర్మించిన చిన్న నీటి కుంటలు, చెక్ డ్యామ్‌లు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. వాటి వల్ల ఎంత మందికి ఉపయోగపడుతున్నాయని రైతులు, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో భాగంగా వావిళ్లపల్లి గ్రామంలోని రామస్వామి గుట్ట వద్ద మొక్కలు నాటారు. అనంతరం రాచకొండలోని మెట్ల బావిని సందర్శించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఏపీఓ ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్, సత్యం, నర్సింహ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్ఓ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్/ దామరచర్ల, ఆగస్టు 22: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాశ్, దామరచర్ల పీహెచ్‌సీని గురువారం ఆయన తనిఖీ చేశారు. దవాఖానలో జ్వరాలతో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి సేవల వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం దవాఖానల్లో రికార్డులను, స్టాక్‌ను, రక్తనమూనాల పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వైద్యసిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్వర సర్వే పూర్తి చేశామని అనుకోకుండా సీజన్‌లో వచ్చే వ్యాధులపై వైద్యాధికార్లు, సిబ్బంది నిత్యం పర్యవేక్షించాలన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతా వాణి, వైద్యాధికారి నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర కరపత్రం ఆవిష్కరణ

ఆలేరు రూరల్, ఆగస్టు 22 : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించే సంఘర్షణ సైకిల్ యాత్ర కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేశ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ